క్లుప్తంగా

చింతలపాలెంలో 17.5 మి.మీ వర్షం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : నియోజకవర్గంలోని చింతలపాలెంలో బుధవారం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. మండలంలో సాయంత్రం వరకు ఎండగా ఉన్న వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడింది. దాదాపు 30 నిమిషాల నుంచి గంట సేపు ఏకబిగిన కురిసిన వర్షానికి మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లాయి. మండలంలో వర్షంపాతం 17.5 మిల్లీ మీటర్లుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పిరమిడ్ ధ్యాన కేంద్రం సీనియర్ మాస్టర్ చుక్క మధు అన్నారు. బుధవారం నడిగూడెం మండలంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన 41 రోజుల ఉచిత ధ్యాన శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, ఉపాధ్యక్షుడు మొరిశెట్టి రమణ, బి.మహేష్, పిరమిడ్ మాస్టర్లు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, ఉపేందర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు కృష్ణయ్య, బాలాజీనాయక్, జి.అప్పారావు, బి.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులు సమర్థవంతంగా పనిచేయాలి

చిలుకూరు : మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యూఎస్) డిపార్ట్‌మెంట్‌లో పని చేసే మంచినీటి సహాయకులు సమర్థవంతంగా పని చేయాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. చిలుకూరు, హుజూర్‌నగర్ మండలాల్లో మిషన్ భగీరథ పథకంలో పని చేసే మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం చిలుకూరు మండల కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో మంచినీటి సహాయకులు సక్రమంగా పని చేస్తేనే ప్రజలకు నీరు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, ఏఈ నాగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని వినతి



జెడ్పీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ మేట్ బాణోతు ప్రసాద్

చిలుకూరు : ఉపాధి హామీ పథకం సీనియర్ మేట్‌గా ఉన్న తనను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని కోరుతూ మండలంలోని కొమ్ముబండతండా గ్రామానికి చెందిన బాణోతు ప్రసాద్ బుధవారం జెడ్పీ సీఈఓ అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. తమ తండా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన దగ్గర నుంచి గత 5 ఏళ్లుగా ఉపాధి హామీ పనులు చేయిస్తున్నానని, ఫీల్డ్ అసిస్టెంట్‌గా తనకు అన్ని అర్హతలు ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.

అన్నదాన సత్రం కార్యవర్గ సభ్యుడిగా రామకృష్ణ



రామకృష్ణను సన్మానిస్తున్న శాలివాహన సంఘం సభ్యులు

చిలుకూరు : మఠంపల్లి మండలం శ్రీమట్టపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో గల కుమ్మరి శాలివాహన నిత్యాన్నదాన సత్రం నిర్మాణ కమిటీ కార్యవర్గ సభ్యుడిగా బేతవోలు గ్రామానికి చెందిన కడారు రామకృష్ణ నియమితులయ్యారు. బుధవారం బేతవోలు జరిగిన శాలివాహన సత్రం కార్యవర్గ సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణను పలువురు అభినందించారు. సమావేశంలో మామిడి రామారావు, గొట్టం సంజీవరావు, వీరబాబు, లక్ష్మయ్య, వెంకన్న, నాగయ్య, వీరయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గోవిందమ్మ మృతి పార్టీకి తీరని లోటు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెంకు చెందిన సీపీఐ సీనియర్ నాయకురాలు గోవిందమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మండల సీపీఐ నాయకులు.. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోవిందమ్మ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య అన్నారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాశరథి రామకృష్ణ, మండల నాయకులు అలీబాబా,సుబ్బారావు, నాగేశ్వరరావు, సాంబ, సతీష్ పాల్గొన్నారు.

నేడు సర్వబ్రాహ్మణ భవన్‌లో అన్నదానం

కోదాడరూరల్ : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల సర్వబ్రాహ్మణ భవన్‌లో హరిహర సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బంతి C/o బృందావనపురం





బృందావనపురం వద్ద సాగు చేసిన బంతి తోటలు

- మార్కెట్‌లో బంతి పూలకు డిమాండ్
- రూ.80 నుంచి రూ.100 ధర
- తక్కువ విస్తీర్ణంలో సాగు చేపట్టి మంచి ఆదాయం పొందుతున్న రైతులు
- సీజనల్‌గా పంట మార్పిడి

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో రైతులు బంతి తోట సాగు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సీజనల్‌గా మార్కెట్‌లో డిమాండ్ ఉండే పంటలను సాగు చేస్తూ.. నిత్యం ఆదాయం పొందుతున్నారు. ఎప్పటికప్పుడు పంట మార్పిడిని అవలంబిస్తున్నారు. సీజనల్ వారీగా గత ఏడాది పత్తి సాగు చేస్తే, ఈ ఏడాది మిరప, గత ఏడాది వేరుశనగ సాగు చేస్తే ఈ సీజన్‌లో కంది ఇలా సాగు చేపడుతున్నారు.

పంట మార్పిడి పాటిస్తూ..

గ్రామానికి చెందిన చిన్న, సన్నకారు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే పెసర సాగు చేపట్టారు. ఆ పంట పూర్తి కాగానే అర ఎకరం , ఎకరం విస్తీర్ణాల్లో బంతి సాగు చేపట్టారు. బంతి 120 నుంచి 140 రోజుల పంట. దసరా పండుగ సందర్భంగా ప్రస్తుతం పూలకు మంచి డిమాండ్ ఉండడంతో బంతి సాగు చేపట్టారు. ప్రైవేటు హైబ్రిడ్‌లు, పొట్టి రకం, పొడవు రకం, ముద్దరకం, పసుపు, నారింజ రకాల్లో సాగు చేపట్టారు. నారును కృష్ణ జిల్లా చిల్లకల్లు నుంచి తీసుకొచ్చి సాగు చేస్తున్నారు. మొక్కలను నాటి రెండు నెలలైన వెంటనే పూలు పూయడంతో ప్రస్తుతం బతుకమ్మ వేడుకలకు బంతి పూలను విక్రయిస్తున్నారు.

బంతికి మార్కెట్‌లో డిమాండ్..

ప్రస్తుతం బతుకమ్మ, దేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా సందర్భంగా బంతి పూలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. దీంతో నడిగూడెం మండల కేంద్రంతో పాటు వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశ్వాపురం, కాగితరామచంద్రాపురం, సిరిపురం, నారాయణపురం, వల్లాపురం, చాకిరాల, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం గ్రామాల ప్రజలు బృందావనపురం గ్రామానికి వెళ్లి బంతి పూలను కొనుగోలు చేస్తున్నారు. కిలో రూ.80 నుంచి 100లు ధర పలుకుతుందని బంతి రైతులు చెబుతున్నారు. రోజుకు 15 నుంచి 20 కిలోల బంతి పూలు అమ్ముడుపోతున్నాయని అంటున్నారు.

నాలుగు ఏళ్లుగా బంతి సాగు చేస్తున్నా



“నాకున్న రెండు ఎకరాల్లో నిమ్మ తోటను నాలుగేళ్ల క్రితం తొలగించాను. అప్పటి నుంచి సీజనల్ పంటలను సాగు చేస్తూ, పంట మార్పిడి పాటిస్తున్నాను. ప్రధాన పండుగలైన దసరా, సంక్రాంతి పండుగల సీజన్‌లో బంతి సాగు చేస్తున్నాను. పసుపు రకం, నారింజ రకాల సాగు చేపట్టాను

– చాపల ఆంజనేయులు, రైతు, బృందావనపురం

నిత్యం ఆదాయం పొందుతున్నా



“నాకున్న రెండు ఎకరాల్లో సీజనల్‌లో బంతి సాగు చేస్తున్నాను. గతంలో వేరుశనగ సాగు చేశాను. ప్రస్తుత ఖరీఫ్‌లో పెసర పంట పూర్తవ్వగానే అర ఎకరంలో బంతి, అర ఎకరంలో మిర్చి, మరో ఎకరంలో వరి సాగు చేపట్టాను. నిత్యం ఒకే రకమైన పంట కాకుండా పలు రకాల పంటలు పండిస్తున్నాను. ప్రస్తుత సీజన్‌లో బంతికి మంచి డిమాండ్ ఉన్నది.

– మేకపోతుల వెంకన్న, రైతు, బృందావనపురం

గ్రామ పంచాయతీ రికార్డులు స్వాధీనం

మోతె : మండలంలోని నామవరం గ్రామంలో మాజీ సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డాడని మాజీ ఉప సర్పంచ్ బుధవారం డీపీఓ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం డీపీఓ నారాయణరెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. సమగ్ర నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు పాస్టర్ల సంఘం సభ్యుల పరామర్శ



పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు

గరిడేపల్లి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌ను హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, సతీష్, కేజే ఉదయ్‌బాబు, టి.దయాకర్, సామ్యుయేలు, ఇమ్మానుయేల్, ఏసోబు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

97 మందికి నియామక పత్రాలు

కోదాడ : డీఎస్సీ- 2024 ఫలితాల్లో అర్హత సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బుధవారం అధికారులు నియామకపత్రాలు అందజేశారు. ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కొందరికి నియామక పత్రాలు అందజేయగా, మిగిలిన వారికి జిల్లా విద్యాధికారి అశోక్ నియామక పత్రాలను అందజేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కేటగిరీలకు సంబంధించి మొత్తం 97 మంది నియామక పత్రాలు అందుకున్నారు. వీరు దసరా పండుగ అనంతరం విధుల్లో చేరనున్నారు.

తీగల చెరువు ఆక్రమణను అడ్డుకోవాలని ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని తీగల చెరువు ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ బుధవారం మండల రైతు సంఘం మాజీ కోఆర్డినేటర్ బుడిగె హుస్సేన్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్‌గౌడ్ మాట్లాడుతూ.. తీగల చెరువు ఆక్రమణపై గతంలో కోర్టు ఉత్తర్వులు వచ్చినా స్థానిక అధికారులు స్పందించకపోవడంతో ఆక్రమణలు యథేచ్ఛగా సాగుతున్నాయని, మఠంపల్లికి ప్రభుత్వం హైడ్రా తరహా విధానాన్ని తీసుకురావాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మంగా రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట నాయకులు ఇరిగెల వెంకటరెడ్డి, అయితగాని జానయ్య తదితరులు ఉన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

- ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే ఉపాధ్యాయుడిగా అర్హత



బరిగెల నవీన్‌కుమార్

హుజూర్‌నగర్ : పట్టువదలని విక్రమార్కుడిలా చదివి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు హుజూర్‌నగర్‌కు చెందిన బరిగెల వెంకటరమణ, బాబూరావుల పెద్ద కుమారుడు నవీన్‌కుమార్. ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ టీఎస్ఎస్పీ రాసి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ఆ ఉద్యోగం చేస్తూనే ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే డీఎస్సీ పరీక్ష రాశాడు. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మూడు ఉద్యోగాలు సాధించిన నవీన్‌కుమార్‌ను తల్లిదండ్రులు, స్నేహితులతో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, కె.వీరారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రూప్ వన్ ఉద్యోగం సాధించాలనేది తన లక్ష్యమని ఆయన చెప్పారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జునరావు

హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణ పెట్టి వేండర్స్, ఫ్రూట్ యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన పెట్టి వేండర్స్, ఫ్రూట్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘం) జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు, ఫణిగిరి గుట్ట దగ్గర ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము, యూనియన్ పట్టణ అధ్యక్షుడు మద్దం నాగేందర్, ఎం.ముక్కంటి, లింగరాజు, బాణోత్ వేంకటేశ్వర్లు, షేక్ ఉస్మాన్, వెంకన్న, నాగమ్మ, రమణ పాల్గొన్నారు.

ఎంబీసీ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి



ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలంలోని వెల్లటూరు వద్ద నిర్మించనున్న వెల్లటూరు ఎంబీసీ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని భూనిర్వాసిత రైతులు కోరారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ ఎంబీసీ లిఫ్ట్ వల్ల చిన్న, సన్న కారు రైతులకు ఉన్న కొద్దిపాటు భూములు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. రెండు కార్లు పంట పండే ఎంతో విలువైన భూములను కోల్పోయి తాము నిరాశ్రయులు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూనిర్వాసిత రైతులను సంప్రదించకుండా ఏర్పాటు చేసే ఈ లిఫ్ట్ నిర్మాణాన్ని నిలిపివేసి రైతులకు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వర్రా వెంకటరెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, పోషం కొండారెడ్డి, ఇరిగెల మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాలనర్సింహ, వెంకటచారి, మౌలాలి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు

నేరేడుచర్ల : పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో నేరేడుచర్ల మండలానికి చెందిన ఆరుగురు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, కందిమళ్ల సైదులు, ఉపాధ్యక్షులుగా రమావత్ దిప్లా నాయక్, మన్నెం ఉమాపతిరెడ్డి, కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్‌లను ఎంపిక చేశారు. వీరి ఎంపిక పట్ల మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు యడవల్లి సత్యనారాయణరెడ్డి, మాతంగి సైదులు, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి దీప్లా నాయక్, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర కమిటీలోకి ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (ఎస్‌ఏ) ఉపాధ్యాయుడు మాతంగి ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు ఎం. వెంకటరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే మీరావలి ఎన్నికైనట్లు బుధవారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్యక్షులుగా శ్రీనివాసరావు, చంద్రారెడ్డి

నడిగూడెం : పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా మండలంలోని తెల్లబల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సామినేని శ్రీనివాసరావు, వేణుగోపాలపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బండారు చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పీఆర్టీయూ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. అదేవిధంగా కరివిరాల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న కాసాని నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరికి ఆ సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బ్రహ్మారెడ్డి

మునగాల : పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మునగాల మండలంలోని తిమ్మారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పందిరి బ్రహ్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మునగాలలో బ్రహ్మారెడ్డి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

మద్యపాన నిషేధానికి సహకరించాలని వినతి

భానుపురి (సూర్యాపేట) : ఆత్మకూర్(ఎస్) మండలంలోని గట్టికల్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు అధికారులు సహకరించాలని గ్రామ అఖిలపక్ష పార్టీల నాయకులు, గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా మద్యపాన నిషేధంపై తీర్మానం చేశామని, మద్యం అమ్మకాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



కోదాడ : నయానగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ చరమందరాజు, తదితరులు

హుజూర్‌నగర్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో అమ్మవారు బుధవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు రంగబట్టాచార్యులు, పురుషోత్తమశర్మ, పల్లుణశర్మలు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు విద్యాభ్యాసం చేశారు. శ్రీ అన్నమయ్య భజన మండలి సభ్యులు ఆలపించిన గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమాజం సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరావు



మేళ్లచెరువులో సరస్వతి దేవి అవతారంలో దుర్గామాత

సీతారామనగర్‌లో..

హుజూర్‌నగర్ : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని సీతారామనగర్ రామాలయం వద్ద బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు ప్రారంభించారు. సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. చండీయాగం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఐ రాము

నేరేడుచర్ల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని విజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో దుర్గామాత.. సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల ప్రధాన అర్చకులు శ్రీనివాసశాస్త్రి, శివ ప్రసాద్‌శర్మలు అమ్మవారికి అభిషేకం, పూజలు చేశారు. మండపాల్లో సామూహిక అక్షర భ్యాసం నిర్వహించారు. విజయదుర్గ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరితసైదిరెడ్డి, ఎస్ఐ రవీందర్‌నాయక్, కమిటీ సభ్యులు కొణతం ఆదిరెడ్డి, కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, రాచకొండ రాంమోహన్‌రావు, కట్టా గణేష్‌రెడ్డి, మాధవరెడ్డి, కొణతం రాంరెడ్డి, సురేష్, వీరయ్య, కృష్ణారెడ్డి, జంగయ్య, శంకర్‌రెడ్డి, అజయ్, సత్యనారాయణ, ఆకారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మఠంపల్లి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలో కనకదుర్గమ్మవారిని భక్తులు సరస్వతిదేవి అలంకారంలో పూజలు చేశారు. మఠంపల్లిలోని కనకదుర్గ ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. అర్చకులు సూర్యనారాయణమూర్తిశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి అవతారంలో దుర్గామాత

చిలుకూరు : మండలంలో కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం చిలుకూరులో అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో అలంకరించి పూజించారు. అమ్మవారి వద్ద మహిళలు కుంకుమ పూజలు చేశారు.

మేళ్లచెరువు : మండలంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం మండల కేంద్రంలోని వనదుర్గా ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

అన్నదానం ఆధ్యాత్మికతకు ప్రతీక

కోదాడరూరల్ : అన్నదానం ఆధ్యాత్మికతకు ప్రతీక అని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని కోదండ రామాలయంలో నాగుబండి వీరయ్య- భద్రమ్మల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రా వెంకటనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యర్రా భారతమ్మ, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం కుసుమ, నెమ్మాది దేవమణి, యర్రా శ్రీనివాసరావు, జ్యోతి, చంద్రశేఖర్, అనూష, వశిష్ట, గాయత్రి, విదిజ్ఞ, చారుహాసిని తదితరులు ఉన్నారు.



హుజూర్‌నగర్ రూరల్ : అమరవరంలో బతుకమ్మ పోటీల్లో పాల్గొన్న మహిళలు

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

గరిడేపల్లి : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని బీఆర్‌ఎస్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పెండెం వీరయ్య, ఓరుగంటి శ్రీనివాస్, బొంత వెంకట్‌రెడ్డి, రాజ్ మహ్మద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కీతవారిగూడెంలో అన్నదానం

కీతవారిగూడెంలో కనకదుర్గదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దుర్గామాతను సరస్వతి దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీరామశర్మ, ఉత్సవ కమిటీసభ్యులు జుట్టుకొండ సతీష్, గండు హరీష్, లక్ష్మీనారాయణ, వేణు, శ్రీను, సాయిబాబా, సోమయ్య, సైదులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



గరిడేపల్లి : అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు



చిలుకూరు : కుంకుమ పూజలో మహిళలు

బతుకమ్మ వేడుకలకు భారీ బందోబస్తు

సూర్యాపేటటౌన్ : పట్టణంలో గురువారం నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బందోబస్తులో ముగ్గురు సీఐలు, 10మంది ఎస్ఐలు, 100మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. డీజే సౌండ్ సిస్టం ఉపయోగించిన వారిపైన కేసులు నమోదు చేస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆధునిక పద్ధతుల్లో సాగు చేపట్టాలి

చిలుకూరు : మారుతున్న కాలానుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి శ్రీధర్ అన్నారు. బుధవారం చిలుకూరు గ్రామానికి చెందిన రైతు కొడారు లక్ష్మయ్య తన వ్యవసాయ పొలంలో డ్రోన్ పద్ధతిలో పురుగు మందు పిచికారీ చేశారు. మందు పిచికారీని ఏఈఓ పరిశీలించి మాట్లాడారు. కాగా, డ్రోన్‌తో మందు పిచికారీ చేయడాన్ని పలువురు రైతులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అలసకాని వెంకటయ్య, రైతులు దొడ్డా గురవయ్య, కొల్లు నాగయ్య, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌తో మందు పిచికారీని ఆసక్తిగా చూస్తున్న రైతులు